విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, నవంబర్ 2022

ఆంధ్రద్రోహి నరేంద్ర మోడీ గో బ్యాక్

విశాలాంధ్ర - నంద్యాల : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తూ, ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి ద్రోహం చేస్తూ మరోపక్క పరిశ్రమ ఏర్పాటు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనను నిరసిస్తూ సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస్ సెంటర్ నుండి మోడీ గో బ్యాక్, విశాఖఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ ఆపాలని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వెనకబడిన రాయలసీమ. ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వాలని నినాదంలో చేస్తూ భారీ ర్యాలీగా గాంధీచౌకు వరకు నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద ప్రధాని రాకను నిరసిస్తూ నల్లజండా లతో నిరసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ సుంకయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ఎన్.రంగనాయుడు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రానికి విభజన హామీలు అమలుపరచకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఐదు కోట్ల ఆంధ్రులకు తలమానికమైన విశాఖ ఉక్కును ప్రైవేటికరణ చేసి నిస్సిగ్గుతో రాష్ట్రంలోని విశాఖ నగరానికి రావడమే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి శంకు స్థాపన నిర్వహిస్తూ మరోపక్క ప్రతిపక్ష పార్టీ అయినా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో భేటీ కావడం రాష్ట్రంలో ప్రజల మధ్య పార్టీ మధ్యల విభేదాలు సృష్టించేయడానికేనని విమర్శించారు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహకార్యదర్శి సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజ యుడు, సిపిఐ,ఏఐటియుసి నాయకులు హబీబ్ బేగ్, ఖలీల్, సిద్దయ్య, వెంకటకృష్ణ, సిద్దయ్య, సాల మదిలేటి, ఈశ్వర్, చాంద్ బాష, మాభాష, షఫీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానిక బేతంచర్ల పట్టణంలో సిపిఐ మండల కార్య దర్శి భార్గవ్ యన్న,సహాయ కార్యదర్శులు తిరుమలేష్, దస్తగిరిల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నరేంద్ర మోడీ గోబ్యాక్ అంటూ ఫ్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర లకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ను పూర్తి చేయకుండా, రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, ప్రకటించిన జాతీయ విద్యా సంస్థలను పూర్తి చేయకుండా రాష్ట్రంలో ఏ మొహం పెట్టుకొని పర్యటిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మండల నాయకులు షెక్షావలి,విజయ్, ప్రదీప్,భాస్కర్,చక్రి,కార్తీక్,శివ,రవితేజ,పవన్,ఇద్రుస్, హరీష్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బనగానపల్లె : ఈనెల 11, 12 తేదీల్లో రాష్ట్ర పర్యటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పెట్రోల్ బంక్ సర్కిల్లో నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు శివయ్య, బాలకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగినది. గిరిజన సమాఖ్య నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.రాముడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి పవన్ కళ్యాణ్, ఏఐటియుసి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-డోన్ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ,డోన్ మండల కార్యదర్శి ఎస్ పులిశేఖర్, పట్టణ కార్యదర్శి బినారాయణ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్ డిమాండ్ చేశారు. గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటరాముడు, అంగన్వాడి వర్కర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ,సిపిఐ డోన్ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లయ్య, ఆటో యూనియన్ డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు విజయ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నందికొట్కూరు : ఏపీకి వచ్చే అర్హత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేదని ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘురామమూర్తి,రమేష్ బాబులు అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక పటేల్ సెంటర్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేస్తానని మోసం చేసిన నరేంద్ర మోడీ విశాఖపట్నం రాకూడదని గో బ్యాక్ అంటూ నల్ల రిబ్బలను కళ్లగట్టుకుని నినాదాలు చేయడం జరిగిందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుఎన్ శ్రీని వాసులు, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు దినేష్, వినోద్ ఏఐ టీయూసీనాయ కులు షేక్షావలి,స్వాములు, మధు గాంధీ, సురేష్, మున్నా,రాము పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ప్యాపిలి : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టలలో చదివే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి కాస్మోటిక్ ఛార్జింగ్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహా కార్యదర్శి టికెట్సూర్య ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీతో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్లలో చదువుతున్న విద్యార్థుల కు గత ఐదు నెలల నుంచి కాస్మోటిక్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని,మెస్ చార్జీలు పెంచాలని 2018 రద్దు చేసి నూతన మెనును విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని, హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యాన్ని సరఫరా చేయాలని ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది పాలకులు మారిన విద్యార్థుల స్థితిగతులు పట్టించుకునే నాధుడే కడవ వారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నాడు నేడు పనులు ప్రారంభించి విద్యార్థులకు మరుగుదొడ్ల సమస్య పరిష్కరించాలని హాస్టల్ ప్రారంభమై ఐదు నెలలు అయినప్పటికీ ఇంతవరకు కూడా విద్యార్థులకు బెడ్ షీట్లు, ప్లేట్లు, పెట్టెలు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు బెడ్ షీట్ పంపిణీ చేయాలని తన ఆయనఅన్నారు.హాస్టల్లో ఖాళీ ఉన్నటువంటి కమటి, పోస్టులను భర్తీ చేయాలి హాస్టలకు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాల్ని నిర్వహిస్తామని అయన హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ ప్యాపిలి మండల సమితి సభ్యులు అరవిందు,శివ, చంద్రశేఖర్, శివ నాయక్, గణేష్ రాము, నరసింహ, మధు, సింహాద్రి ,పులికొండ, జై చంద్ర పవన్, చంద్రశేఖర్,నాయక్ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - అవుకు : ఈనెల 16వ తేదీన అవుకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి అజామ్ ఖాన్ శుక్రవారం తెలిపారు.ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి మండల అధ్యక్షుడు చల్ల రాజశేఖర్ రెడ్డి హాజరవుతున్నారన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన మండల అధికారులు తమ శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు చేయబోవు అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశానికి అందరూ ఎంపీటీసీలు, అన్ని గ్రామాల సర్పంచులు హాజరు కావాలన్నారు.

ఈ కేవైసీ చేయించుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలో పీఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకొని రైతులు ఈనెల 20వ తేదీలోగా చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి కిషోర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతులకు రెండో విడత కింద 2000 రూపాయలు అక్టోబర్లో విడుదల చేసినప్పటికీ ఈకేవైసీచేయించుకోకపోవడంతోకొంత మంది రైతులకు డబ్బులు జమ కాలేదన్నారు. ఈ కేవైసీ ప్రక్రియను రైతులు 20వ తేదీ లోగా బ్యాంకుల్లో గాని మీసేవ కేంద్రాల్లో గాని చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ఆళ్లగడ్డ డిఎస్పీగా సుధాకర్ రెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ అధికారిగా ఇడమకంటి సుధాకర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ సబ్ డివిజన్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కు పాదం మోపుతామన్నారు. తాను సీఐగా, ఎస్ఐగా ఆళ్లగడ్డ సబ్ డివిజన్లోనే పనిచేయడం జరిగిందని, తనకు ఈ ప్రాంతం సుపరిచయమన్నారు. నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న ఎర్రచందనాన్ని నరికే వారిపై గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు పోలీసుల సేవలు నిరం తరం అందుబాటులో ఉంటాయన్నారు.అంతకుముందు డిఎస్పి సుధాకర్ రెడ్డి ఎగువ, దిగువ అహెూబిలం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సెపక్ తక్రా జట్టుకు క్రీడా దుస్తులు వితరణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా జూనియర్ సెపక్ తక్రాబాల, బాలికల జట్టు కు వారం రోజుల నుండి పాలసాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కోచింగ్ క్యాంపునిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ ముగింపు కార్యక్రమం లో 20 మంది క్రీడాకారులకు స్థానిక శ్రీనివాస మెటల్ స్టోర్ యజమాని అయ్యపు శ్రీనివాసులు క్రీడా దుస్తులు వితరణ చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మమ్మ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో బాగ ఆడి మంచి పేరు తీసుకొస్తారని , క్రీడల వలన మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పోటీలలో విజయం సాధించి ఆ సర్టిఫికెట్ తో క్రీడాకోటలో ఉద్యోగం సంపాదించి మీ కలలు నెరవేర్చుకోగలరు అని తెలియజేశారు. హాస్టల్ వార్డెన్ ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ క్రీడల వలన చెడు అలవాట్లకు లోను కాకుండా మంచి క్రమశిక్షణ అలవడుతుందని తెలియజేసారు. వ్యాయోమోపాధ్యాయులు నరసింహ, నాగేంద్ర,దేవేంద్ర, శ్రీనివాసరెడ్డి, బాబు, ప్రతాప్,సుబ్బయ్య పాల్గొన్నారు.

సిసి రోడ్లకు భూమి పూజ

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక వాల్మీకి నగర్లో సిసి రోడ్లకు, డ్రైనేజీ కాలువలకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ కిషోర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నందికొట్కూరు అభివృద్ధి కోసం ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో ఆయన సహకారంతో పట్టణంలోని వాల్మీకి నగర్ నాలుగో వార్డులో జనరల్ ఫండ్స్ ద్వారా రూ 5 లక్షలతో ఈ పనులు చేపడుతున్నామన్నారు, వార్డులో పర్యటిస్తూ రోడ్లు, డ్రైనేజీలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించడం జరిగింది. అనంతరం మౌలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక కాలేజ్ రోడ్డు ఆవరణంలో ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో చైర్మన్, కమిషనర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, నియోజవర్గ మైనార్టీ నాయకులు అబుబకర్, మున్సిపల్ ఏఈ భాను ప్రతాప్, వార్డు ఇన్చార్జులు బోయ శేఖర్, ఆర్టీసీ బాబు, బొట్టు రవి, జలాలు మౌలిసా, సలాం, అబ్దుల్ రావు ఫ్, సప్లయర్ సత్యనారాయణ, ఉస్మాన్ బేగ్, జబ్బార్, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-బనగానపల్లె : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్మమని బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిపేర్కొన్నారు. బనగాన పల్లె మండలంలోని మిట్టపల్లి, గోవింద్ దీన్నే, దేవ నగర్ గ్రామాల్లో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే మూడు సంవత్సరాల కాలంలో లబ్ధి పొందిన వివరాలకు చెందిన బుక్ లేటు ను అందించడం జరిగింది. ఎంపీడీవో శివరామయ్య, ఆర్డబ్ల్యుసి ఏఇ సాయికృష్ణ, వ్యవసాయ అధి కారి సుబ్బారెడి, మండలం కన్వీనర్ గుండం నాగేశ్వర్రెడ్డి, సిద్దంరెడ్డిరామ్మోహ న్రెడ్డి, సర్పంచ్సుమలత మండల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జ్ హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పిల్లలే రేపటి తరం భవిష్యత్తని..వారిని బాగా చదివించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మౌలానా ఆజాద్ గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాల లో జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమం శుక్రవారం వైస్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రను మరియు అతను దేశానికి చేసిన సేవలను గురించి వివరించారు.అతను విద్యారంగంలో తీసుకువచ్చిన అనేక సంస్కరణలను మరియు తాను ప్రోత్సహించిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రత్యేకతను గురించి వివరించారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ తాజుద్దీన్, కామర్స్ అధ్యాపకురాలు డాక్టర్ ఎం.అమరావతి, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

విశాలాంధ్ర - పగిడాల : భారతరత్న, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జీవితం నేటి విద్యార్థులకు ఆదర్శం కావాలని పగిడాల మండల ఎంఈఓ సుభాన్ అన్నారు. శుక్రవారం పాలమర్రి మండల పరిషత్ పాఠశాల నందు ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంషుర్ఖాన్, ఉపాధ్యాయులు మల్లయ్య, వినీల, సునీత విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : భారత తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో నంద్యాల మైనార్టీ నాయకులు జమాఅతె ఇస్లామీ పట్టణ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్, అల్మేవ రాష్ట్ర సలహాదారు అబులైస్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. చింతల మోహన్ రావు అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మైనార్టీ జర్నలిస్టులైన విశాలాంధ్ర ఉస్మాన్, ఎం.ఆర్ న్యూస్ ఛానల్ మౌలా హుస్సేన్ లను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సమద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర సమరయోధుడిగా ఎనలేని సేవలందించిన మరియు భారత ప్రథమ విద్యాశాఖ మంత్రిగా విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు షంషల్ హక్, బాలకృష్ణ పాల్గొన్నారు.

చామకాల్వలో చిన్నారి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం గోపాల్ నగర్ చామకాల్వలో చిన్నారి మృత దేహం లభ్యమయింది. రోజుల పసికందును గుర్తు తెలియని వ్యక్తులు చామకాల్వలో పడేశారు. కాల్వలో మృతదేహాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మగపిల్లాడి మృతదేహంగా పోలీసులు గుర్తించారు. చిన్నారి చేతికి తగిలించిన ఆసుపత్రి ట్యాగ్ ద్వారా తల్లిదండ్రులను గుర్తించే ప్రయత్నం చేస్తూన్న పోలీసులు.

జంప్ రోప్ పోటీలకు ఐడిఎస్ విద్యార్థి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక ఐడిఎస్ హైస్కూల్ విద్యార్థి నిర్భీత్ సంజీవరెడ్డి అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ క్రీడలకు అర్హత సాధించాడు. జాతీయస్థాయిలో కర్ణాటకలోని హెూస్పెట్లో జరిగిన జంప్ రోప్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించాడు. శుక్రవారం క్రీడాకారుడు నిర్భీత్ సంజీవ రెడ్డిని స్థానిక పాఠశాలలో జరిగిన అభి నందన సభలో కేంద్ర కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి (వాసు) అభినందించారు. జంప్ రోప్ క్రీడలో థాయిలాండ్లో జరిగే జాతీ య క్రీడలకు ఎంపిక కావడం అభినందనీయమని శ్రీనివాసరెడ్డి అన్నారు. అలాగే ఇదే పాఠశాల నుండి రెండవ స్థానం నందు వచ్చి అంతర్జాతీయ స్థాయి అవకాశం కొద్దిలో కోల్పోయిన లోకేష్ను కూడా అభినందించారు. పాఠశాల యాజమాన్యం సురేంద్ర నాథ్ రెడ్డి, చంద్రశేఖర్, జానకి, న్యాయ వాది వినోద్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సంఘం డివిజన్ అధ్యక్షులు అమిర్ భాష, పాఠశాల ప్రిన్సిపాల్ లింగారెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో పొదుపు మహిళల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోవెలకుంట్ల ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఇందిరా కాంతి పథకం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విఓఏల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ కింద ఈ యూనిట్లను మంజూరు చేయడం జరిగింద న్నారు. పొట్టేళ్ల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన కల్పించారు. లబ్ధిదారుడు 10 శాతం వాటా చెల్లిస్తే 90శాతం సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో వివోఏలు పొదుపు మహిళలతో సమావేశాలు నిర్వ హించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శేఖర్, సిసి గంగన్నలు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్.వి జగన్మోహన్ రెడ్డిలు శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము ద్వారా ఆ కుటుంబానికి అందిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు.ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, అజాద్, కౌన్సిలర్లు స్వరూప, బాలబీ, వరాలమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు అందేలా చూడాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : గ్రామాల్లో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సీడీలో వ్యవసాయ పరికరాలు అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుమార్ రెడ్డి కోరారు. చాగలమర్రి పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో రైతులు సాగు చేసిన జొన్న, పత్తి పంటల్లో రసం పీల్చే పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఉద్యాన పంటలైన మామిడి, ఉల్లి పంటల్లో సస్యరక్షణా చర్యల గురించి ఉద్యాన అధికారి నరేష్ కుమార్ రెడ్డి వివరించారు. ఏవో రంగనేతాజి, పశువైద్యాధికారి సాబుబాబా, వ్యవసాయ సలహామండలి సభ్యులు పగడాల బాబు, గేట్ల మాబు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత బాగుండాలనేది నా ఆలోచన

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: ప్రభుత్వ అనుబంధ సంస్థ ఏపీఎస్ఎస్డిసి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాదాపు గా 35 కంపెనీ లతో జాబ్ మేళాను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు నిరుద్యోగులు స్థానికంగా ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా బయటి ప్రపంచంతో పోటీగా ఎదగాలనే తాపత్రం కలిగి ఉండాలన్నారు. ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లి చేసుకోవాలని సూచించారు. కేవలం రూ.3వేలతో తన కెరీర్ని ప్రారంభించానని ఒక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉంటూ నేను ఈ విధంగా అనడం నాకు చాలా గర్వంగా ఉందని సభలో తెలియచేయగా నిరుద్యోగులు,విద్యార్థులు,సభికులు,చప్పట్లు హర్షధ్వానాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది శాలువాతో సత్కరించారు. విద్యార్థులతో సెల్ఫీలు దిగుతూ అడిగిన వారందరికీ కాదనకుండా తనదైన శైలిలో పలకరించుకుంటూ కార్యక్రమాన్ని ముగించారు. ఏపీ ఎస్ ఎస్ డి సి జిల్లా ప్రతినిధులు, వివిధ కంపెనీల హెచ్ ఆర్ లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది, వైఎస్ఆర్సిపి మండలం, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

రబీ సాగుకు తెలుగు గంగ నీరు ఇవ్వాలి

విశాలాంధ్ర-వెలుగోడు : ఎన్టీఆర్ జలాశయం ఆయకట్టు కింద గల రైతులు రెండేళ్లుగా రబీ పంటను లైనింగ్ పనులతో నష్ట పోతున్నారు. ఈ సారి రబీ పంటకు తెలుగు గంగ నీళ్లు ఇవ్వాలని అధికారులను ఎంపీపీ లాలం రమేష్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షత మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.తెలుగు గంగ ఏ.ఇ ఇ శివ నాయక్ మాట్లాడుతూ లైనింగ్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను 2 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. రెండవ కారు పంటకు ఏప్రిల్నెలాఖరు వరకు నీళ్లు ఇచ్చినాచాలని ఎంపిపి అన్నారు. సమావేశానికి ఆర్అండ్ బీ, మైనర్ ఇర్రిగేషన్, మత్య శాఖ, ఉద్యానవన శాఖ, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు గైర్హాజర్ అయ్యారు. ఎంపిడిఓ అమానుల్లా, సర్పంచ్ జైపాల్, ఎం.ఇ.ఓ బ్రహ్మం నాయక్, ఇఓఆర్డీ వెంకట రెడ్డి, విద్యుత్ ఏ.ఇ రవీంద్ర నాయక్ ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రస్థాయి వైద్యుల క్రీడా పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఏడవ రాష్ట్రస్థాయి వైద్య వైజ్ఞానిక సదస్సు ఏడవ రాష్ట్ర మహాసభలు ఈనెల 12,13తేదీలలో నంద్యాలలో నిర్వహిస్తున్న సందర్భంగా వైద్యులకు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభించారు. ఐఎంఏ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో రామకృష్ణ పీజీ కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైద్యుల క్రీడా పోటీలను రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన డాక్టర్ జి రవికృష్ణ మాట్లాడుతూ వృత్తి రీత్యా నిరంతరం ఒత్తిడితో గడిపే వైద్యులకు ఉల్లాసం కలిగించడం కోసం ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, క్రీడా పోటీల నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య, రామకృష్ణ పిజి కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, నిర్వాహక కమిటీ కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఎ శాఖ అధ్యక్షులు డాక్టర్ జాఫరుల్లా, కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ ఫనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర శాఖ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఎం.ఎస్.శర్మ , రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ సేవా కుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు పాల్గొన్నారు.

క్రీడ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - నంద్యాల : డిసెంబర్ 21వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని రాష్ట్ర క్రీడాపాధికార సంస్థ ఆధ్వర్యంలో జగనన్న క్రీడా సంబరాలు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల నవంబర్ 16వ తేదీ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్స్ పద్మావతి నగర్ క్రీడా ప్రాంగణంలో నియోజక వర్గస్థాయి వాలీబాల్ మెన్ అండ్ ఉమెన్, కబడి ఉమెన్, క్రికెట్ మెన్ పోటీలలో 18 సంవత్సరాలు దాటిన వారు నంద్యాల నియోజకవర్గ జట్టుని ఎంపికలు నిర్వహిస్తారు. జిల్లా క్రీడల అధికారి ఎం.ఎన్.వి రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ పిడి ఏపీ రెడ్డి, స్కూల్ గేమ్స్ సెక్రటరీ రమణ రెడ్డి, ఫెన్సింగ్ కోచ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

పంప్ హౌస్ స్థలాన్ని వ్యాపార సముదాయంగా మార్చడం తగదు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక వెంకటరమణ కాలనీలోని పంప్ హౌస్ నలభై ఏళ్ల నుంచి కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాలను తీర్చుతుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని వాటర్ ఫిల్టర్ బెడ్లు పెంచాల్సింది పోయి, పంపు హౌస్ స్థలాన్ని వ్యాపార సముదాయంగా మార్చడం తగదని సిపిఐ నాయకులు హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శిలు మహేష్, శ్రీనివాసరావులు శుక్రవారం స్థానిక వెంకటరమణ కాలనీ పంప్ హౌస్ లో ఏర్పాటు చేయనున్న వ్యాపార సముదాయ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి జనాభా అవసరాలకు అనుగుణంగా ఐదు వాటర్ ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేశారని, ఇప్పుడు ఆరు లక్షల జనాభా పెరిగిన వాటర్ ఫిల్టర్ బెడ్లు అధికారులు అదనంగా ఏర్పాటు చేయకపోవడంపై వారు అసంతృప్తి చేశారు. పంప్ హౌస్ స్థలంలో వ్యాపార సముదాయాలు నిర్మించాలని వైసిపి పాలకవర్గం, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నిర్ణయించడాన్ని వారు ఆక్షేపించారు. అధికార పార్టీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎస్ఎస్ ట్యాంకు నుండి పంప్ హౌస్ కు కొత్త పైపు లైన్లు వేయడంతోపాటు అదనంగా ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి వచ్చే వేసవిలో తాగనీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ,నాగరాజు, రామచంద్ర, అన్వర్, బీసన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

టమోటా రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ : టమోటా రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని

తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో రైతులు తీసుకువచ్చిన టమోటాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ టమోటాలకు గిట్టుబాటు ధర లభించక రైతులు మార్కెట్ యార్డులో కిందపడేస్తున్న, ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలను ధరల స్థిరీకరణ నిధి ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయమాటలు చెప్పి రైతులను మోసం చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టమోటా రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. తెదేపా మండల కన్వీనర్ సంజప్ప, నాయకులు ఈశ్వరప్ప, కడవల సుధాకర్, గుడిసె నరసింహులు, ఉచ్చూరప్ప, శ్రీనివాసులు గౌడ్, ఆంజనేయులు, జానకమ్మ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో రైతుల అవసరాలు తెలుసుకోవాలి

విశాలాంధ్ర-ఆస్పరి : మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది, సలహా మండలి సభ్యులు క్షేత్రస్థాయిలో

రైతుల అవసరాలు తెలుసుకుని ప్రతి నెలా జరిగే సమావేశాల ద్వారా అధికారులకు విషయాన్ని తెలియ చేయాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, ఆలూరు ఏడిఏ సునీత, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, రైతు శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. మండలంలో 5907 మంది రైతులు పీఎం కిసాన్ ఈ కేవైసీ ని చేయించుకోలేదని, ప్రతి రైతు కూడా ఈ క్రాఫ్ బుకింగ్, ఈ-కేవైసి చేయించుకోవాలని, రైతులకు రాయితీపై యంత్ర పరికరాలను సరఫరా చేస్తామన్నారు. అనంతరం వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య మాట్లాడుతూ మండలంలో ఫర్టిలైజర్స్ యజమానులు అధిక ధరలకు ఎరువులు, విత్తనాలను విక్రయిస్తున్నారని ఈ సంవత్సరం నకిలీ పత్తి విత్తనాల వల్ల రైతులు అధిక సంఖ్యలో నష్టపోవడం జరిగిందని, నాణ్యమైన విత్తనాలు, రసాయనాలను విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని, దాడులలో పట్టుపడితే కేసులు నమోదు చేస్తామని వ్యవసాయ అధికారి మునెమ్మ హామీ ఇచ్చారు. ఉద్యాన వన అధికారి ఇందిర వివిధ పథకాలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు, కమిటీ సభ్యులు రాజన్న గౌడ్, శివారెడ్డి, నాయుడు, విఏఏ అనిల్ కుమార్, విహెచ్ఎ జ్యోతిర్మాయి ఆర్బికే వాలంటరీలు మంజు, స్రవంతి, మంజునాథ్, రైతులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందుల ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : రైతులకు ఎరువులు, పురుగు మందుల ధరలు

తగ్గించాలంటూ శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, గౌరవ అధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ మండలంలో ఎరువులు, పురుగు మందుల ధరలు అధికంగా ఉన్నాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఆదోని, ఎమ్మిగనూరులో ఫర్టిలైజర్స్ షాపు లలో ఎరువులు, పురుగు మందుల ధరలు ఒక ధర ఉందని,మండలంలోని ఆయా గ్రామాలలో షాపు డీలర్లు రైతులపై విచ్చలవిడిగా రేట్లు వేస్తూ రైతులను అప్పులపాలు చేస్తున్నారని ఆరోపించారు. అసలే అధిక వర్షాల వల్ల రైతు లక్షల్లో నష్టపోయారని తెలిపారు.నకిలీ విత్తనాలతో రైతు పూర్తిగా నష్టపోయారని,అధిక వర్షాల వల్ల రైతు కోలుకోలేక పోయారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా రైతుపై జాలీ లేకుండగా డీలర్లు ఎరువు, పురుగు మందుల ధరలు పెంచడంతో రైతులకు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడింద న్నారు. మండలంలో ఉన్న అధికారులు మేల్కొని రైతుల సమస్యలు పరిష్క రించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ మండల సహా యకార్యదర్శి కుమ్మరిచంద్ర,రైతులుశివ,నరసప్ప,లక్ష్మన్న,జింకరంగన్న,చిన్నోడు,మారెప్ప,అంజినయ్య,ఉసేని,ఈరన్న, వడ్డే బాబు, పూజారి పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు తల దించుకునేలా పాలన

విశాలాంధ్ర-మంత్రాలయం : ప్రతిపక్షాలు తల దించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో రెండో రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి గారితో కలిసి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరును గురించి లబ్దిదారులతో అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, నాయకులు వీరారెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, కాంత రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ లింగా రెడ్డి, ఎంపీటీసీ చినన్న, మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుక్కల బెడదను నివారించండి

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుందలో కుక్కలు గుంపులు గుంపులుగా మందలు మందలుగా తిరుగుతున్నా యని ప్రజలు ఆరోపించారు. వీధి కుక్కలు బెడదను నివారించాలని ప్రజలు శుక్రవారం డిమాండ్ చేశారు. బస్టాండు పాఠశాల పక్కన వీధుల్లో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని దీనివల్ల పిల్లలకు ప్రమాదం ఉందని విద్యార్థుల

తల్లిదండ్రులు వాపోయారు కుక్కలు కాటు వేస్తే ప్రమాదం జరగడమే కాగా ప్రాణాలు పోతాయని ప్రజలు వాపోయారు. కుక్కల బెడద నుండి రాత్రి వేళలో నిద్రించేయాలన్న ఇబ్బందిగా ఉన్నదని ప్రజలు పేర్కొన్నారు.రాత్రివేళల్లో అత్యవసరంగా బయటికి వెళ్లాలంటే కుక్కల భయం అధికంగా ఉన్నదని ప్రజలు ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కుక్కలను పట్టివేసి ప్రాణాలను మిగిల్చాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

కనకదాసుని అడుగుజాడల్లో అందరూ నడవాలి

విశాలాంధ్ర-హొళగుంద : కనక దాసుని అడుగుజాడల్లో అందరూ నడవాలని ఎండిఓ దాసానాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఎండిఓ కార్యాలయంలో శుక్రవారం కనకదాస 535 వ జయంతి సందర్భంగా ఆయనకి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు జరిపారు. ఎం డి ఓ దాసా నాయక్ మాట్లాడుతూ దాసుల్లో దాసుడు శ్రేష్టదాసుడు కనకదాసు అని కొనియాడురు. భక్తి పంతం లో కనకదాసులు శ్రేష్టుడుగా నిలిచాడని కనకదాసుడు భక్తి గేయాలతో ప్రజలను చైతన్యవంతులు చేశాడని అన్నారు. ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప కురువ సంఘం నాయకులు ఎస్కే గిరి పెద్ద ఆట మల్లయ్య కనుక శ్రీ యూత్ నాయకులు కార్యకర్తలు ఎండిఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకున్నాకే ఏపీలో అడుగు పెట్టాలి

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా తదితర విభజన హామీలపై స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాతే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో అడుగు పెట్టాలని వామపక్ష, యువజన విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట గో బ్యాక్ గో బ్యాక్ నరేంద్ర మోడీ ఏఐటీయూసి,సిఐటియు, ఏఐయుటియుసి, ఏఐఎస్ ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో వామపక్ష యువజన విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఏఐటీయూసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, సిఐటియు నగర కార్యదర్శి సాయిబాబాల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, సిఐటియు రాష్ట్ర నాయకులు గౌస్ దేశయ్, ఏఐయు టియుసి జిల్లా కార్యదర్శి నాగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీ రాములు గౌడ్, జిల్లా కార్యదర్శి కారుమంచి,నాగేశం, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అలివేలమ్మ మాట్లాడారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ వచ్చిన సందర్భంగా ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణను ఆపేస్తామని, ఉక్కు ఫ్యాక్టరీకి ప్రభుత్వమే గనులు కేటాయిస్తామని వంద శాతం ఉత్పత్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటన చేయాలన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు గౌస్ దేశ య్ మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు మనోహర్ మాణిక్యం,వెంకటేష్,రామాంజనేయులు,సిఐటియు నాయకులు గోపాల్, విజయ్, రాముడు, నిర్మలమ్మ,ఆటో యూనియన్ కృష్ణారెడ్డి,ఈశ్వర్ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి,వామపక్ష,విద్యార్థియువజనసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆస్పరి : ఆంధ్రప్రదేశ్‌కి తీవ్ర ద్రోహం చేసిన మోడీకి రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రహిమాన్‌లు అన్నారు. మోడీ పర్యటనను నిరసిస్తూ సింగరేణి కార్మికులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ ప్లే కార్డులు పట్టుకొని నిరసన చేపట్టారు.సిపిఐ సీనియర్ నాయకులు అంజినయ్య, ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, సిపిఐ నాయకులు రామాంజనేయులు, వెంకటేశు, లక్ష్మన్న, ఆచారి, హమాలీ సంఘం అధ్యక్షులు హనుమంతు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివరాజు లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆదోని టౌన్: రాష్ట్ర విభజన సమయంలో ప్రతిపక్షంలో ఉన్న బిజెపి మేము అధికారంలోకొస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం మొదటిసారి రాష్ట్ర పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ మట్టిని ఇచ్చి చేతులు దులుపుకుంటే ఇప్పుడు విశాఖలో పర్యటించేందుకు వస్తున్న ప్రధాని మోదీని కలిసేందుకు అధికార, ప్రతిపక్ష నాయకులు ఎగ పడటం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. లక్ష్మిరెడ్డి, కే. అజయ్ బాబు, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు మహానందరెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మల్లికార్జున, మణేమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల నాయకులు మోడీ పర్యటనపై నల్ల రుమాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు ఎస్.సుద ర్శన్, డి.లక్ష్మన్నలు అధ్యక్షత వహించారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు ఏ.విజయ్, లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.బి.నాగ రాజు జిల్లా సమితి సభ్యులు కల్లుబావిరాజు, ప్రకాష్, హుసేని సిపిఐ పట్టణ నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, కొత్తూరు ఈరన్న రైతు సంఘం నియోజక వర్గ అధ్యక్షులు విరుపాపురం నరసప్ప ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి గిరిమల్లప్ప ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి వై.టి. భీమేష్ సిపిఎం నాయకులు ఈరన్న, లింగన్న, గోపాల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ఆంధ్రప్రదేశ్లో అన్ని విధాలుగా మోసం చేసి, రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీకి ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా,విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు పూనుకుంటూ రాష్ట్రానికి పదే పదే అన్యాయం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్రంలో పర్యటించే నైతిక అర్హత లేదని,నేడు విశాఖపట్నం కు నరేంద్ర మోడీ రాకను వ్యతిరేకిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ వినూత్నంగా కళ్లకు గంతలు కట్టుకుని వామపక్ష పార్టీల రాష్ట్ర సమితి పిలుపుమేర కొరకు శుక్రవారం ఎమ్మిగనూరుపేట్టి నిరసన చేయడం జరిగిందని, నిరసన ప్రదర్శన, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్,సత్తన్న, బాలరాజు, సమీయుల్లా, చిన్నన్న,రాజీవ్,విజయేంద్ర, రంగస్వామి,వీరేష్,తిమ్మ గురుడు,రామంజి, విజయ్, నరసింహులు, సుంకన్న,సమీర్,సిపిఎం నాయకులు నరసయ్య,అబ్దుల్లా, రాజు, సురేష్,భీమరాజు,అజిత్, రమేష్,కృష్ణ సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు ప్రసాద్,ఏసోబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కోడుమూరు : రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని అదేవిధంగా విశాఖ ఉక్కు పరిశ్రమని ప్రైవేటీకరణ ఆపాలని సిపిఐ మండల కార్యదర్శి రాజు,సిపిఎం మండల కార్యదర్శి గఫూర్ మియా అన్నారు. వామపక్షాల రాష్ట్ర పిలుపుమేరకు కోట్ల సర్కిల్లో సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటనను నిరసిస్తూ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హమలి అధ్యక్షుడు బజారి,సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు హమాలి వైస్ ప్రెసిడెంట్ ఏడుకొండలు,గుర్రపుబండి యూనియన్ నాయకులు అక్బర్ బాషా,చంద్ర పాల్గొన్నారు.

నాడు నేడు పనులపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : పట్టణానికి వచ్చిన జిల్లా విద్యాశాఖ

అధికారికి వ్యతిరేకంగా నాడు నేడు పనులపై జరిగిన అవినీతి సమగ్ర విచారణ జరిపిం చాలని, అదేవిధంగా పట్టణంలో ప్రవేట్ స్కూల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవా లని,మధ్యాహ్నం భోజనం సంబంధించి కుళ్ళిన గుడ్లు ను సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎన్ఎస్ స్కూల్ కు విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టడం జరిగిందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రవేట్ పాఠశాలలో కనీస విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించ కుండా విచ్చలవిడిగా ఫీజుల పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ను చేస్తున్నారని ఇలాంటి ప్రైవేట్ స్కూళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యమైన కోడిగుడ్లను సరాపరా చేయాలని వారు తెలిపారు. వీటిపై తగు చర్యలు తీసుకోకుండా చుట్టపు చూపుగా కాకుండా నిజాయితీ అధికారిగా వ్యవప రించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖాదర్, సమీర్,దస్తగిరి, మల్లి, రవి, కిరణ్, శివ, పాల్గొన్నారు.

జీవించు ప్రతి జీవిని ప్రేమించు

విశాలాంధ్ర-వెల్దుర్తి : పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ రిటర్మెంట్ ఉపాధ్యా

యుడు శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం విద్యానికేతన్ విద్యాలయం నుండి మహాకరు నా శాఖాహార సద్భావన మహా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో శాఖాహారిగా జీవించు ప్రతి జీవిని ప్రేమించు ధ్యాన విద్య జ్ఞాన బోధన అంటూ నినాదాలు చేస్తూ వీధుల గుండా తిరిగారు బ్రహ్మేశ్వర పిరమిడ్ ధ్యాన కేంద్రం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహనాయుడు విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మనసున్న మారాజు సాయిబాబా

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : నేటి కలియుగంలో కష్టాలలో ఉన్న సాటి మనిషిని ఆదుకో వాలని, అండగా నిలబడిన సంఘట నలు చాలా అరుదు. అయితే

కష్టకాలంలో నేనున్నానంటూ రైతులకు అండగా ఉంటూ మీ కష్టమే నా కష్టం అంటూ సహాయం చేసిన మనసున్న మా రాజు సాయి బాబా అంటూ రైతులు జేజేలు పలుకు తున్నారు. మండల పరిధిలోని ఉప్పర హాల్ గ్రామంలో అధికంగా మిర్చి పంటను రైతులు సాగు చేశారు. అయితే గత నెల నుండి తుంగభద్ర దిగువ కాలువకు నీటి సరఫరా అనివార్యకారణాల వలన అధికారులు నిలిపి వేశారు. అయితే మిర్చి పంటకు సాగునీరు అవసరం ఉండడం, పంట ఎండి పోతుండడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో లోలోపల మదన చెందుతూ దేవుణ్ణి ప్రార్థించ సాగారు. అయితే ఆ దేవదేవుడు సాయిబాబా రూపంలో రైతులకు అండగా నిలిచాడు. గ్రామానికి చెందిన భూస్వామి మాజీ ఎంపీపీ చందా ఖాన్ సోదరుడు సాయిబాబా పెద్ద మనసుతో తన పొలంలో ఉన్న చెరువులోని నీటిని రైతు రైతులకు వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. రైతులు ప్రత్యక్ష దైవం అంటూ కొనియాడారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కుటుంబం వ్యవసాయ కుటుంబమని వ్యవసాయంలో కష్టనష్టాలను అనుభవించామని,ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను గుర్తించి నీటిని వాడుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తున్నామని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధి, మడ్డి గేరి, స వారమ్మ కాలనీలలో ఎమ్మెల్యే శ్రీదేవి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని, అర్హత కలిగిన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, జిల్లా ప్రధాన కార్యదర్శి లలితా రామచంద్ర, పల్లె ప్రతాప్ రెడ్డి, కారం నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కర్నూల్ పేరు చెప్పుకునేల పోటీలను నిర్వహించండి

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : కర్నూల్ స్పోర్ట్స్ న్యూస్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల నిర్వహణలో కర్నూలు జిల్లా పేరు జాతీయ స్థాయి లో చెప్పుకునేలా పోటీలను నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా క్రీడా శాఖ సీఈఓ రమణ అధ్యక్షతన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ కోటేశ్వర రావు విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 29 వరకు కర్నూల్ నగరంలోనీ ఏ.క్యాంప్ మోంటెసరి పాఠశాలలోమరియు కర్నూలు ఔట్ డోర్ స్టేడియంలో జరగబోయే 35వ జాతీయ స్థాయి జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడా శాఖ నుంచి పోటీల విజయవంతం చేసేందుకు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ నిర్వాహక కార్యదర్శి జాకీర్ హుస్సేన్, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం కార్యదర్శి విజయ్ కుమార్, సీనియర్ క్రీడాకారులు,పర్వేజ్ ,కళ్యాణి పాల్గొన్నారు.

సిపిఐ పోరాటానికి స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : పట్టణం నందు 10 వార్డులో బిలాల్ మసీద్ వెనక ఉన్న కాలనీ వాసులు ఇబ్బంది పడు తున్న డ్రైనేజ్ సమస్యను పరిష్కారం మార్గం చూపిన మున్సిపల్ కమిషనర్ గారికి ధన్య వాదాలు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, సహాయ కార్యదర్శి బాలరాజు,సమీవుల్లా ఒక ప్రకట నలో తెలిపారు. వారు మాట్లాడుతూ బిలాల్ మసీదు వెనుకున్న డ్రైనేజ్ సమస్యను పరిష్క రించాలని నిన్నటి రోజున సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాల యం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ ధర్నా కార్యక్రమానికి స్పందించి ఈరోజు మున్సిపల్ కమిషనర్ బిలాల్ మసీద్ వెనక ఉన్న డ్రైనేజ్ దగ్గరకు వచ్చి ఆసమస్య కు శాశ్వత మార్గం చూపడం జరిగిందని వారు తెలిపారు.ఈపద్ధతిలోనేసమస్యలపై చొరవ చూపించి వార్డులోని సమస్యలు పరిష్కరిం చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా విజ్ఞప్తి చేస్తున్నామని వారు తెలిపారు.

రైతు కుటుంబానికి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-మంత్రాలయం : మంత్రాలయం మండల పరిధిలోని దిబ్బనదొడ్డి గ్రామానికి చెందిన కురువ మహనంది అనే రైతు 17:05:2022వ తేదిన ఆత్మహత్య చేసుకున్నాడు. బాధితులు స్థానిక ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల సహాయంతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి రైతు కుటుంబానికి రూ 7 లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు వై. బాలనాగిరెడ్డి వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యులు వై.ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా మృతుడి భార్య కురువ సరస్వతికి చెక్కును అందజేశారు. వ్యవసాయశాఖఏడీఏమహ్మద్‌ఖాద్రీ,ఏవోజీరా గణేష్,వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి.భీమిరెడ్డి,ఇన్ చార్జ్ /వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి,వీఏఏ హైమావతి ఉన్నారు.

వలసలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : పశ్చిమ ప్రాంతమైన ఆదోని పరిసర ప్రాంతాల్లో కూలీలు వెళుతున్న వలసలపై ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారని , వలసల నివారణపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం పెద్దకడబూరులోని సచివాలయం-2లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో ముఖ్యంగా పెద్దకడబూరు,కోసిగి మండలాల్లో వలసలు అధికంగా ఉన్నాయని, దీనిపై ప్రత్యేక బృందం రహస్యంగా సర్వే కూడా చేసిందని గుర్తు చేశారు. ఉపాధి సిబ్బంది కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన వేతన లభించేలా కృషి చేయాలని, తద్వారా వలసలను నివారించుకోవచ్చని తెలిపారు. ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు వలసల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు డ్రాపౌంట్ శాతం జిల్లాలో అధికంగా ఉందని, దీనికి వలసలే కారణమని వెల్ల డించారు.బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా, బడిలో ఉన్న పిల్లలుబడి మానివేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై సంబంధిత అధికారులను నిలదీయ్యకపోవడం కొసమెరుపు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డ్వామా పీడీ అమర్నాథరెడ్డి, ఎంపీడీఓ వెంకట రమణప్ప,తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఏవో వరప్రసాద్,ఏఈలు మల్లయ్య, వేణుగోపాల్, ఆర్ఐ మహే ష్, ఏపీఎం మల్లేష్, ఏపీఓ రామన్న, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు జాము మూక య్య,ముక్కరన్న,అర్లప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

KURNOOL MUNICIPAL CORPORATION

e-procurement Notice

Tender Notice No. 48-1 to 48-2/ General Funds/ EE&SE/Knl/22-23, dt. 10-11-2022 (Short Tender)

Name of the Scheme	General Funds (Short Tender)
No of Works	02
Bid document download starting date	14/11/ 2022 at 5:30 P.M
Bid document download starting date	17/11/ 2022 at 5:30 P.M
Last Date and Time for receipt of Bids	17/11/ 2022 at 5:30 P.M
Commercial Bid Opening Date	17/11/ 2022 at 5:30 P.M

Further details can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in A. Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool. For Contact 9849908497, 8008403996